


## పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా అధికారులు

# పనిచేయాలి



### జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల - నవభూమి :** కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.కేంద్ర బృందం సభ్యులు ఎస్. శ్రీరామ్, పి.లోహిత్ రెడ్డి బుధవారం కలెక్టరేట్ కు చేరుకుని జిల్లా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రేపల్లె, వేమూరు, సంతమాగులూరు, చుండూరు మండలాలలో ఈనెల 26వ తేదీ వరకు పర్యటిస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటామన్నారు. అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల పని తీరుపై అనుబంధ శాఖల అధికారులతో స్థానిక జిల్లా సంయుక్త కలెక్టర్ చాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు.నిరుపేదలకు లబ్ధి చేకూర్చడానికే కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అన్నారు. జాతీయ గ్రామీణ జీవనోపాదుల కొరకు కేంద్ర ప్రభుత్వం 12 పథకాలను అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు జీవన ఉపాధి కల్పించి, వారి స్థితిగతులను మారుస్తాయన్నారు. కేంద్రం వెచ్చిస్తున్న నిధులు అర్హులైన ప్రతి పేదవానికి చేరాలని ఆయన సూచించారు. ఈ పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో ఈనెల 26వ తేదీ వరకు పర్యటించనుందని తెలిపారు. 13 గ్రామాలను బృందం ఎంపిక చేసినట్లు వివరించారు. ఆ గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలిస్తారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జాతీయ సామాజిక భద్రతా కార్యక్రమం, దేనదయాల్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, సాన్సధ్ ఆదర్శ గ్రామ యోజన, ప్రధానమంత్రి కృషి సీన్చయ్య యోజన, డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరేషన్ ప్రోగ్రాం, దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల పనితీరు, సర్వే ఆఫ్ విల్ థిస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూధి ఇంప్రూవ్ ధిజిడ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియా ( స్వామిత్వ), పంచాయితీలను పరిశీలిస్తారన్నారు. కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నేపథ్యంలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పలుసూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, డి ఆర్ డి ఎ పి డి పి.పద్మ, డ్వామా పీడి విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ సభ్య సమావేశం నిర్వహించిన తెన్నేటి రైతు ఉత్పత్తి దారులు






## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అన్ని శాఖల

# అధికారులు హాజరు కావాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,అక్టోబర్ 23,(నవభూమి)::** ఈనెల 28న అనంతసాగరం మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ స్)జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి వర్యులు పాల్గొంటున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా పాల్గొని,ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని కలెక్టర్ చెప్పారు.మండలస్థాయిలో ఎంపిడివో, తహశీల్దార్ ఈ విషయమై ముమ్మరంగా ప్రచారం కల్పించాలని,పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు.అన్నిశాఖల అధికారులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి, నెల్లూరు వారిచే జారీ.

## దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ ఆధ్వర్యంలో

# దుప్పట్ల పంపిణీ

**ఒంగోలు, అక్టోబర్ 23 (నవభూమి)** ఒంగోలు నగరంలో డివైడర్లు ఫుట్ పాత్ ల మధ్య రాత్రులు నిద్రిస్తున్న అనాథలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలికాలంలో నగరంలోని అనాథలకు చలికి ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు విద్య వైద్యం జీవనోపాధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని అన్నారు . ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఏ దిక్కులేని నిస్సయిలైన పేదలకు చలికి ఇబ్బంది పడకుండా దోమలు కుట్టి వ్యాధులు పడకుండా దుప్పట్లు పంపిణీ చేయడం మానవత్వంతో కూడిన మంచి కార్యక్రమం అని దోస్తీ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు ఈ సేవ కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.





## దెందులూరు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దినందుకు అందరూ సహకారం అందించాలి



**దెందులూరు అక్టోబర్ 23 నవభూమి** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా అవినీతికి అవకాశం లేకుండా అభివృద్ధి సంక్షేమ ప్రత్యేక ఏజెండాగా దెందులూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అందరు సహకారం అవసరమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు బుధవారం దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దెందులూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ మోతుకూరి నాని బాబు మన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లి బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి పూలమాలలు ఎత్తిన వాళ్ళ అర్పించారు అనంతరం శ్రీరామారం దళితివాడలో 15 లక్షల రూపాయలు భాగంగా సిమెంట్ రోడ్డుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక టిడిపి నేతలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం శ్రీరామారావు సర్వే గ్రామసభలో చంద్రన్న పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతనేని రామకృష్ణ పరస వెంకటరావు డాక్టర్ మధు ఎలమర్తి శీను బాబు మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ ముమ్మిడి మోహన్ రావు పావులూరి దశదరామయ్య ఎంపీడీవో శ్రీదేవి తాసిల్దార్ సుమతి తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

**దెందులూరు అక్టోబర్ 23 నవభూమి** గత ఎన్నో దశాబ్దాలుగా రైతులు భూ యజమానులు అనేక సమస్యలతో బాధపడేవారి భూ సమస్యలను పరిష్కరించేందుకు రి సర్వే పేరుతో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు బుధవారం దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలో ప్రభుత్వం రి సర్వేపై గ్రామసభ లను దెందులూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ మోతుకూరు నాని బాబు. దెందులూరు మండలం టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ టిడిపి సీనియర్ నేతలు డాక్టర్ పసుమర్తి మధుబాబు పర్వతనేని రామకృష్ణ. పరస వెంకటరావు ట్రస్ట్ ఇన్చార్జ్ గారపాటి కొండయ్య చౌదరి గ్రామ టిడిపి అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు విద్యా విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్ చల్ల చింతలపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు వేమన రాము గౌడ్ దెందులూరు తాసిల్దార్ బి సుమతి ఎంపీడీవో శ్రీదేవి మండల స్థాయి అధికారులు తదితరు నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సభలో పాల్గొన్నారు

## పెద్దపంజాణి మండలంలో 15 మంది వీఆర్వోలు బదిలీ

**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 23** ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్ద పుణ్యాని మండలంలో 15 మంది వీఆర్వోలు బదిలీ పెద్దపంజాణి తాసిల్దారు ప్రసన్నకుమార్ తెలియజేస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 మంది వీఆర్వోలను బదిలీ చేయడం జరిగిందని తెలియజేశారు కె సుబ్రహ్మణ్యం బట్టం దొడ్డి నుండి తుర్లపల్లికి బదిలీ . ఎస్ ఉమా శంకర్ పెద్ద వెలగటూరు నుండి రాయల్ పేట. టి శంకరప్ప తుర్లపల్లి నుండి కొలతూరు. ఏం సరిత కమ్మ పళ్యం నుండి బాట్టం దొడ్డి జి రాజన్న చౌడేపల్లి నుండి కమ్మపాల్యం . టి గుర్రప్ప చౌడేపల్లి నుండి పెద్ద వెళ్లగటూర్. జగదీష్ కుమార్ చౌడేపల్లి నుండి ముత్తుకూరు. సతీష్ పుంగనూరు నుండి పెద్దకప్పాలి. కృష్ణమరాజు పుంగనూరు నుండి కర్సనపల్లి. బద్రీనాథ్ పుంగనూరు నుండి అమ్మరాజు పల్లి. రెడ్డమ్మ పుంగనూరు నుండి చామనేరు. రాజేశ్వరి శాంతిపురం నుండి శంకర్ రాయలపేట. శశి కుమార్, పుంగనూరు నుండి వీరప్పల్లి పంచాయతీలకు వీరు బదిలీ అయినట్లు పెద్దపంజాణి మండలం తాసిల్దార్ ప్రసన్నకుమార్ తెలియజేశారు

### కార్మికుల శ్రమను దోచుకుంటున్న చమురు నిక్షేపాల

# అన్వేషణ కంపెనీలు

- పనికల్పించి కనీసవేతనం ఇవ్వాలని డిమాండ్
- యూనియన్ ప్రథమ వార్షికోత్సవ సభలో వక్తలు

**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చమురు సంస్థల అన్వేషణ కోసం సర్వే చేస్తున్న కంపెనీలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని కనీస వేతనాలు భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని సిస్మిక్ సర్వేలో పనిచేస్తున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు ఉప్పల గుప్తం మండల కేంద్రం అంబేద్కర్ భవన్లో నేషనల్ ఓఎన్జిసి వర్కర్స్ యూనియన్ ప్రథమ వార్షికోత్సవ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల బాబ్జి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ పొలమూరు మోహన్ బాబు లీగల్ అడ్వైజర్ కోలా త్రిమూర్తులు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ప్రసంగించారు జిల్లా నలుమూలల నుండి హాజరైన కార్మికుల సమావేశంలో అధ్యక్షత వహించిన తాళ్ల బాబ్జి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓఎన్జిసి నిర్వహిస్తున్న సిస్మిక్ సర్వేలో 150 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస వేతనాలు చెల్లించకుండా చాలీచాలని జీతాలతో పనిచేయించుకుంటున్నారని ఇది చాలా అన్యాయం అని వాపోయారు సర్వే జరుగుతున్న క్రమంలో పని కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారికి పని కల్పించి చాలా తక్కువ వేతనాలతో పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు తమ హక్కుల కోసం కార్మికులందరూ యూనియన్ పెట్టుకుంటే పని కల్పించడం కుదరదని సర్వే కంపెనీ యాజమాన్యాలు కాంట్రాక్టర్లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పనిచేసే క్రమంలో కనీస భద్రత కల్పించకుండా కాలరాస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వక్తలు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మూల కారణం అయిన ఇంధనం చమురు సహజవాయువులు అన్వేషించే ప్రక్రియలో భాగంగా సిస్మిక్ సర్వే లో పనిచేస్తున్న కార్మికుల పట్ల చమురు అన్వేషణ కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కనీస వేతనాలు చెల్లించకపోవడం యూనియన్ పెట్టుకుంటే పని లేదని చెప్పడం చాలా అన్యాయమని తక్షణం ప్రభుత్వం సిస్మిక్ సర్వే నిర్వహిస్తున్న చమురు అన్వేషణ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుని స్థానికులకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టి సమాన పనికి సమాన వేతనం కార్మికులకు భద్రత కల్పించి ప్రమాద బీమా ఆరోగ్య భీమా ఈఎస్ఐ పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో చమురు నిక్షేపాల సర్వే చేస్తున్న సంస్థలను అడ్డుకుంటామని హెచ్చరించారు అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు సమస్యలపై పార్లమెంటు సభ్యులు జిల్లా ప్రజా ప్రతినిధులను కలిసి విన్నవించాలని నిర్ణయించారు ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం గ్రామ సర్పంచ్ కడిమి చిన్నవరాజు యూనియన్ నాయకులు బడుగు సత్యనారాయణ నామాడి ఆనంద్ కుమార్ జనుపెళ్ళ రవీంద్ర మోకా దుర్గారావు ఐతాబత్తుల రామకృష్ణ ధోనిపాటి రాంబాబు జల్లి నాగరాజు చికురుమల్లి రవి గెడ్డం బాబురావు దోనుపాటి భాస్కరరావు పెట్ట సిద్దు, జై నరసింహమూర్తి, జిల్లాలో అన్ని మండలాల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు










### అప్పారావు పాలెం గ్రామంలో

# ఉపవాస పండుగలు

**దెందులూరు అక్టోబర్ 23 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులతో మంచి జీవనం కొనసాగించాలని దెందులూరు మండలం అప్పారావు పాలెం గ్రామ పాస్టర్ ఎలీషా అన్నారు ఎలీషా ఆధ్వర్యంలో ఉపవాస పండుగలు అప్పారావుపాలెం గ్రామంలో జరిగాయి బుధవారం ముఖ్యఅతిథిగా ఉపవాస పండుగలకు విచ్చేసిన జాన్ వెస్లీ మాట్లాడుతూ గ్రామ శివారు ప్రాంతాలు గిరిజన ప్రాంతాలు పట్టణ ప్రాంతాల్లో సువార్త ప్రకటనకు సువార్తికులు సహాయకులు చేస్తున్న సేవలు వెలకట్టలేని అన్నారు ప్రతి ఒక్కరు దేవుని యెడల భయభక్తులు కలిగి దేవుని ఆజ్ఞలకు లోబడి జీవించాలన్నారు. ఎక్కడ ఒక్కరిద్దరూ నా నాము స్మరిస్తారో అక్కడ నేనుంటాను మీ మొర ఆలకిస్తాను అని చెప్పిన యేసు క్రీస్తు మాటలను ప్రతి ఒక్కరూ పరిగణలోకి తీసుకోవాలన్నారు ఏలూరు దెందులూరు పెదవేగి కామవరపుకోట భీమడోలు మండలాల నుంచి విశ్వాసులు ఉపవాస పండుగలకు హాజరయ్యారు



## మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం.. ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజర్



**బాపట్ల, అక్టోబర్ 23 (నవభూమి)** కర్లపాలెం మండల పరిధిలోని గణపవరం గ్రామం దేవుడు మాన్యం లో నివసిస్తున్న యశ్వంత్ కుమార్ అనే బాబు పక్షవాతంతో ఉండడంతో పాటు పూర్తిగా మంచానికి అంకితమైయి, తల్లి లేనిదే ఏ పని చేసుకోలేని పరిస్థితుల్లో ఉండడంతో కొంతమేర ఆర్థికంగా సహాయపడాలని ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ట్రెజరర్ జోగి సువర్ణరాజు దృష్టికి రాగా ఆర్గనైజేషన్ నిధిలో కొంత పక్షవాతంతో ఉన్నటువంటి ఆ బాబుకి ఆర్దికంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు నందిపాటి సునీల్ శ్రీరామ్, మద్దిబోయిన గోపి, చెల్లి అశోక్ కుమార్,బండి శ్రీనివాసరావు,భీమా కోటేశ్వరరావు, బండ్రెడ్డి అంకమ్మరావు యాసం రాజా రమేష్,కందుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతోటే గ్రామ అభివృద్ధి లక్ష్యం ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం (నవభూమి)** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో ఊరూ వాడా జాతరలా సాగుతుంది. ఉప్పలగుప్తం వీలసవెల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఎమ్మెల్యే ఆనందరావు చేశారు ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, ఆరిగేల వెంకట ముసలయ్య ఎంపీటీసీ సభ్యురాలు సలాది సురేఖ, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి సత్తిబాబు, చిక్కం భీముడు,నందుల సత్తిరాజు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, అత్తిలి రాము, కాసిన నాని,సుమంగళి సంటి,బీరశివరావు బండారి బుజ్జి, నల్ల హరి,పిచ్చికి వీరభద్ర రావు, నందుల రాంబాబు,, గుర్లింక చిన్నా, కామిరెడ్డి నారాయణ రావు, అనంతరం నంగ వరం బీమనపల్లి విద్యా కమిటీ చైర్మన్ గుర్లింక చిన్న ఆధ్వర్యంలో గుర్లింక వెంకన్న బాబు, గుండుమొగుల శ్రీను, గుర్లింక వీరన్న, దొడ్డిపట్ల వీరసాయి, ఆకులబాబులు, జిన్నూరి వాసు, సఖిలే సురేష్, పాలకొల్లు బ్రహ్మం కూటమి నాయకులు పాల్గొన్నారు





### సర్వ సభ్య సమావేశం నిర్వహించిన

# తెన్నేటి రైతు ఉత్పత్తి దారులు

**మాడుగుల అక్టోబర్ 23 నవభూమి** మాడుగుల : ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలని భారతీయ కిసాన్ సంఘం అఖిల భారత కార్య కారిణి జలగం కుమార్ స్వామి పేర్కొన్నారు. మాడుగుల తెన్నేటి రైతు ఉత్పత్తి దారుల సర్వ సభ్య సమావేశాన్ని స్థానిక సేవా భారతి కార్యాలయం వద్ద బుదవారం నిర్వహించారు. సంఘం చైర్మన్ పిల్లా అప్పల నాయుడు ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా జలగం కుమార్ స్వామి ఎంపిడిఓ కొంకి అప్పారావు బీజేపీ రాష్ట్ర నాయకులు పుట్టా గంగయ్య హాజరయ్యారు. ముందుగా ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సంస్థ చైర్మన్ అప్పలనాయుడు ఏడాది కాలంలో సంస్థ నిర్వహించిన పలు కార్యక్రమాలను. వివరించారు. అనంతరం కుమార స్వామి మాట్లాడుతూ రైతులంతా వారి పండించే పంటను స్వయంగా విక్రయించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే ఆ రైతు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2023 లో 10 వేల రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పాటుకు నాంది పలకడం జరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ(ఎస్ ఎఫ్ ఏ సి ) అనుగుణంగా భారతీయ విద్యా కేంద్రం (బి వి కె) విశాఖ పట్నం మాడుగుల లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 385 సభ్యులతో కూడిన ఈ సంస్థ ముున్ముందు మరింత మంది రైతులు సభ్యులు గా పాల్గొనాలని సూచించారు. ప్రతి షేర్ హెూల్డర్ సంఘం అభివృద్ధికి సమిష్టి కృషితో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి మైక్రో ఇరిగేషన్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు , గాదిరాయి సాగరం కింతలి గ్రామ సర్పంచ్ లు పెంటకోట జగన్నాథరావు. కోట్ని జయమ్మ సన్యాసి నాయుడు మైచర్ల భవాని సన్యాసిరావు పశు వైద్య అధికారిణి అరుణా కిరణ్ సంస్థ సీ ఈ ఓ సౌజన్య మరియు డైరెక్టర్లు అద్దేపల్లి కొండలరావు , తర్ర గణేష్ , కొమర శ్రీను , లంకెల పోతురాజు , కోట్ని వెంకటరాజు , మావూరి జ్యోతి రైతులు పాల్గొన్నారు.




# ప్రజా దర్బార్‌కు తరలి రండి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- 25న క్యాంప్ కార్యాలయంలో దర్బార్
- ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు
- రెవెన్యూ,పంచాయతీ రాజ్ ప్రధాన శాఖల అధికారులు హాజరు
- సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రణాళిక



**పర్చూరు, అక్టోబర్ 23 (నవభూమి)** సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈనెల 25 న ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పర్చూరు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ కొనసాగనుంది. రెవెన్యూ, పంచాయతీరాజ్, హౌసింగ్, అగ్రికల్చర్, ఆర్ అండ్ బి, ట్రాన్స్ కో, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రధాన శాఖల అధికారులు ఈ దర్బార్ లో పాల్గొననున్నారు. ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గత వైసిపి ప్రభుత్వం లో ప్రజల ఎదుర్కొన్న అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఇతర శాఖల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే ఏలూరి ఆయా శాఖల అధికారులను ఆదేశించనున్నారు. ప్రధానంగా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చొరవ చూపనున్నారు. తాసిల్దారులతోపాటు ఆయా శాఖల సంబంధించి డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు పాల్గొననున్నారు. అలాగే ఎంపీడీవోలతోపాటు మండల పరిషత్తు అధికారులు పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, కృష్ణా వెస్ట్రన్ డెల్టా ఇంజనీరింగ్ అధికారులు హాజరుకానున్నారు. అలాగే ట్రాన్స్కో హౌసింగ్ ఏఈ లు డి ఇ లు, ఏపీవోలు, ఏటీఎంలు,సిడిపిఓలు, అగ్రికల్చర్ ఆర్టికల్చర్ ఏడీలు ఏవోలు హాజరుకానున్నారు. ప్రతిపక్షంలోనూ ప్రజల కోసం ఎమ్మెల్యే ఏలూరి గత ఐదు ఏళ్ళు ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశారు. ఆయా శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపారు. అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత సేవలందించారు. ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులను తన సొంత నిధులతో పరిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే అనేక సమస్యలకు పరిష్కారం చూపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యం గత ఐదేళ్లు వైసిపి పాలనలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల కోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు చేపట్టామన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి రోల్ మోడల్ గా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పర్చూరు ప్రజా దర్బారుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

## పెద్దపంజాణి మండలంలో మూసివేత దిశగా పలు పాఠశాలలు

**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 24** పెద్దపంజాణి మండలం కేంద్ర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి, ప్రభుత్వపాఠశాలల్లో హాజరుగా పెంచండి అంటూ ప్రభుత్వం సూచనలు చేసిన పెద్దపంజాణి మండలంలో ని విద్యాశాఖ అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే చదువుకొనుటకు అన్ని వసతులు ఉన్నా పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఆశించి ఆశాజనకంగా లేదని పలు పాఠశాలలు మూసివేత దిశగా కొనసాగుతున్నాయనేది యదార్థం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడికి పోదాం, విద్యాప్రవేశం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో తూతూ మంత్రంగా నిర్వహించి కేవలం ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుట జరగలేదని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి.పెద్దపంజాణి మండలంలో కూరగాయల కొత్తపల్లి,నగిరెపల్లి, చీకల దిన్నేపల్లి,చెన్నారెడ్డి పల్లి,వలసపల్లి, చిన్న వెలగటూరుకంగాణం బండ గ్రామాలలోని పాఠశాలలు పిల్లలు హాజరు సరిగా లేక మూసివేత దిశగా ఉన్నాయని మండలంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. విద్యాశాఖపై ప్రజా ప్రతినిధులు మండిపడినా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులలో మార్పు లేదనే విషయం స్పష్టంగా తెలుస్తోంది.విద్యార్థుల హాజరు సరిగా లేని గ్రామాలలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేకపోవడం, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టినా మండల స్థాయిలో జిల్లా మండల విద్యాశాఖ అధికారులు కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమై ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి , ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుట పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా కారణమని కూడా పలువురు విమర్శిస్తున్నారు.

## మేదరమెట్ల ఫ్లైఓవర్ వద్ద వాహనాలు తనిఖీ.. ఎస్సై మహమ్మద్ రఫీ



**మేదరమెట్ల, అక్టోబర్ 23 ( నవభూమి )** మేదరమెట్ల లోని ఫ్లైఓవర్ వద్ద బుధవారం సాయంత్రం ఎస్సై మహమ్మద్ రఫీ వాహనాలు తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనదారుల లైసెన్సులను ఆయన పరిశీలించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి ఎస్సై మహమ్మద్ రఫీ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిందేనని ఎస్సై సూచించారు. ప్రమాద సమయంలో హెల్మెట్ రక్షణగా నిలుస్తుందని అన్నారు.

## మేదరమెట్ల డిపోను పరిశీలించిన డిఎం రామ్మోహన్ రావ్

**మేదరమెట్ల, అక్టోబర్ 23 ( నవభూమి)** మేదరమెట్ల లోని ఆర్టీసీ డిపోను బుధవారం డిపో మేనేజర్ రామ్మోహన్ రావు పరిశీలించారు. ఆర్టీసీ బస్సులు సమయపాలన పై ఆయన అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆవరణం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని మేనేజర్ రామ్మోహన్ రావు సూచించారు. త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తామని ఆయన తెలియజేశారు. ప్రయాణికుల సౌకర్యమే తమ లక్ష్యం అని రామ్మోహన్ రావు తెలిపారు.



## మినుములో తెగులుపట్ల అప్రమత్తంగా ఉండాలి.. ఏవో వెంకటకృష్ణ



**అద్దంకి, అక్టోబర్ 23 (నవభూమి )** తిమ్మాయిపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. మినుములో పల్లాలలో వచ్చే తెగులును ముందే గుర్తించి ఆ మొక్కలను పీకి వేయాలని అన్నారు. తద్వారా మిగిలిన మొక్కలకు తెగులు రాకుండా ఉంటుందని వెంకటకృష్ణ తెలియజేశారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఖాజాబీ, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో.. బలరాం మాటామంతి

**గుంటూరు, చీరాల, అక్టోబర్ 23 (నవభూమి)** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి నిశ్చితార్థ వేడుకలు బుధవారం గుంటూరులోని ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం మాటామంతి కలిపారు. వారిద్దరూ కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు తో కూడా బలరాం సరదాగా కొద్దిగా సేపు ముచ్చటించారు. అనంతరం నూతన వధూవరులను బలరాం ఆశీర్వదించారు.





## ప్రభుత్వ పాఠశాలల ప్రహారీ గోడల నిర్మాణానికి 9.48 కోట్లు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల నియోజక వర్గం లోని ప్రభుత్వ పాఠశాల ల ప్రహరీ గోడల నిర్మాణానికి 9.48 కోట్లు నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం తెలిపారు.నియోజక వర్గం లో కె.కోటపాడు మండలం లోని 22 పాఠశాల లకు 374.10 లక్షలు , చీడికాడ మండలం లోని 11 పాఠశాల లకు 149.95 లక్షలు , దేవరపల్లి మండలం లోని 18 పాఠశాలలకు 276.67 లక్షలు , మాడుగుల మండలం లోని 11 పాఠశాల లకు 140.07లక్షలు రూపాయలు మంజురైనట్లు తెలిపారు.

## ఘనంగా రెబల్ స్టార్ జన్మదిన వేడుకలు






**కొరిశపాడు, అక్టోబర్ 23 ( నవభూమి )** కొరిసపాడు గ్రామంలో బుధవారం సినీ హీరో రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేకు ను కట్ చేసి సంతోషంగా వేడుకలు జరిపారు. అనంతరం అందరికీ కేకును పంచిపెట్టారు. అనంతరం స్థానిక పాఠశాల నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్య, సాంబ, చిన్ని మురళి, ప్రవీణ్, భరత్, శీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా వసతి గృహాలను తనికి చేసిన సివిల్ జడ్జి

**మాడుగుల అక్టోబర్ నవభూమి** మాడుగుల : మండలం లోని వివిధ వసతి గృహాలను మాడుగుల కోర్టు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.స్వర్ణ మంగళవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హై కోర్టు ఆదేశాల మేరకు ఆమె మండలం లోని వివిధ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలం లోని నరసయ్య పేట , తాతిపర్తి , కింతలి , మాడుగుల గల వివిధ వసతి గృహాలను తనిఖీ చేశారు.వసతి గృహాలను పరిశీలించిన అనంతరం గృహాల లో వంట గది , రీడింగ్ రూమ్ , మరుగు దొడ్లు వంటి వాటిని పరిశీలించారు.






## రైతు బజార్లు సందర్శించిన మున్సిపల్ కమిషనర్



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ వద్ద గల రైతు బజార్ ను మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి బుధవారం పరిశీలించారు. రైతు బజార్ లో దుకాణాలు కేటాయించినప్పటి రోడ్డును ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిని అక్కడ నుండి సిబ్బందిచే దగ్గరుండి తీయించి రైతు బజార్ లోకి తరలించారు. రైతు బజార్ ఎదురుగా బ్రిడ్జి కింద స్థలము ను ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న హెూల్ సేల్ దుకాణాలను దగ్గరుండి పోలీసు వారి సహకారంతో సిబ్బందిచే తొలగించారు.కూరగాయల మార్కెట్ పరిధిలో ఎక్కడైనా రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.హెూల్ సేల్ వ్యాపారస్తులు మార్కెట్ లో ఖాళీగా ఉన్న దుకాణాలను బహిరంగ వేలం ద్వారా పొంది వ్యాపారాలు నిర్వహించుకోవలసినదిగా సూచించారు.అనంతరం రైతు బజార్ లో కూరగాయల కొనుగోలు చేసిన కొనుగోలుదారులతో కమీషనర్ మాట్లాడరు.ఇంతకాలం తర్వాత రైతు బజారును మంచి వసతులతో పునఃప్రాంభించినందుకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకి కొనుగోలుదారులు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ షేక్ జబ్బార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షేక్.ఇమామ్,శివరామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సిహెచ్ కరుణ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల - నవభూమి :** బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు బుధవారం పరిశీలించారు. బీచ్ డెవలప్మెంట్ గురించి కార్తీక మాసంలో సముద్ర తీరానికి వచ్చే భక్తులు ఏటువంటి ఇబ్బంది లేకుండా చేయాల్సిన ఏర్పాట్లు గురించి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ, ఎం.పీ.డీ.ఓ,డి.పి.ఓ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం: వ్యక్తికి గాయాలు

**మేదరమెట్ల, అక్టోబర్ 23 ( నవభూమి )** వెంకటాపురం జాతీయ రహదారి వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నేలటూరు గ్రామానికి చెందిన ఊసరపల్లి సురేష్ రేణింగివరం నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద మద్యం మత్తులో సిమెంట్ దిమ్మెలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతనికి గాయాలు అయ్యాయి. హైవే పోలీసులు వెంకటరామయ్య, రాజ లు అతన్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.




## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చెద్దాం

### ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి







**చింతూరు నవభూమి న్యూస్ :** చింతూరు మండలం చింతూరు లోని టీడీపీ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ఇంటి ప్రాంగణం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కొరకు చింతూరు, కూనవరం, వీ ఆర్ పురం మరియు యటపాక మండలాల టీడీపీ పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ అందరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కొరకు వంద రూపాయలు కట్టుకొని పార్టీ సభ్యత్వం పొందగలరని తెలిపారు. అదేవిధంగా సభ్యత్వం పొందిన కార్యకర్తల్లో ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు, కార్యకర్తలకు ప్రమాద బీమా 2 లక్షల నుంచి 5 లక్షల వరకు తెలుగుదేశం పార్టీ పెంచిందని అన్నారు. మన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే శిరీష దేవి సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షుడు లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గాలాయగూడెంలో ఆర్కే జన్మదిన వేడుకలు



**దెందులూరు అక్టోబర్ 23 నవభూమి** తెలుగుదేశం పార్టీ యువ నేత . దెందులూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆర్కే బోర్వెల్స్ అధినేత గాలాయగూడెం గ్రామ ప్రముఖులు ఏనుగు రామకృష్ణ జన్మదిన వేడుకలు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఏనుగు రామకృష్ణ జన్మదిన సందర్భంగా ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూజారి నిరంజన్ రావు. జనసేన నాయకులు కొటారు ఆదిశేషు స్టార్ బిర్యాని దాబా హెూటల్ అధినేత పూజారి సీతారాం. జనసేన నాయకులు పెద్ది శెట్టి నాని బాబు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన భాజపా మండల అధ్యక్షులు మందూరి బుజ్జి గోపాల్. గుజ్జులు బాబురావు. పలుగురు నాయకులు, కార్యకర్తలు రామకృష్ణ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘనంగ సన్మానం



**ఎమ్మిగనూరు, అక్టోబరు 23(నవభూమి):** బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి డిఎస్పి ఉపేంద్ర బాబు ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.నందవరం పోలిస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ ఆనంద్,హెడ్ కానిస్టేబుల్ లు పరమేష్,ఆంజనేయులు,కానిస్టేబుల్ లు మల్లికార్జున,నాగరాజు బదిలీ కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డీఎస్పీ మరియు సబ్ ఇన్స్పెక్టర్ సమక్షంలో వారికి కేకు కట్ చేసి శాలువాలతో సన్మానం చేసారు.ఈ కార్యక్రమానికి దేశాయ్ నెట్వర్క్ అధినేత,తెదేపా మండల నాయకులు దేశాయ్ గురురాజా రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందవరం పోలీస్ స్టేషన్లో పోలిస్ సిబ్బంది విధినిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ, నందవరం మండల ప్రజల ఆదరాభిమానాలు పొందారని,అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ మండలంలో క్రైమ్ రేట్ తగ్గించడానికి చాలా కృషిచేశారన్నారు.ఇలాంటి పోలిస్ లు మళ్ళీ మా మండలానికి రావాలని ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,దేశాయ్ యూత్ అధ్యక్షులు సాదిక్, తోట పాండు, కె శివ, ఎస్సీ కాలనీ పాఠశాల చైర్మన్ పి శివ,జెసిపి రాజు, అజయ్,దండు వీరేశ్,అబ్దుల్,సజీవ, ఇస్రాయిల్ మరియు దేశాయ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు

**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 23 :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఈనెల 17 తారీకు ఉచిత నేత్ర త్ర వైద్య శిబిరంలో వందమందికి కంటి పరీక్షలు చేయగా 23 మందికి కంటి ఆపరేషన్ చేయవలసి వచ్చింది. నేడు విజయవాడ శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో 17 మందికి సమితి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరిగిందని. మరో 30 మందికి తక్కువ రేట్లకు కళ్ళజోళ్ళు అందజేసినట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ నవంబర్ రెండవ వారంలో రంగయ్యప్పారావుపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం, నవంబర్ మూడో వారంలో హనుమాన్ జంక్షన్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ పి ఆర్ ఓ మురళి, అనిల్, సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య ఫణింద్ర కుమార్, కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



